తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

కరీంనగర్ - నిజామాబాద్

రాజన్న సిరిసిల్ల | పెద్దపల్లి | జగిత్యాల | నిజామాబాద్-కామారెడ్డి

గురువారం 04 సెప్టెంబర్ 2025

పేజీలు : 8

Follow :

## రైతులకు సరిపడా యూరియా అందించాలి: కుమార్ సింగ్



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):**
రైతులకు సరిపడా యూరియాను అందించాలని భారతీయ కిసాన్ సంఘం పెద్ద కొడప్గల్ గ్రామ అధ్యక్షులు కుమార్ సింగ్ డిమాండ్ చేశారు. బుధవారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ చౌరస్తాలో రైతులు ధర్నా చేశారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో లేకపోవడంతో వారు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి యూరియాను అందుబాటులో తెచ్చి రైతుల సమస్యను పరిష్కరించాలన్నారు. తదనంతరం తహశీల్దార్ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రాజు యాదవ్, మండల సహాయ కార్యదర్శి మల్లికార్జున్, మండల అధ్యక్షులు జైత్రం, డివిజన్ సభ్యులు దేవి సింగ్, సంజీవ్ రెడ్డి, గ్రామ ఉపాధ్యక్షులు అఫ్రోజ్, అంజయ్య, రైతులు పాల్గొన్నారు.

## వరదల్లో కొట్టుకుపోయిన నాగయ్య కుటుంబం కేకే పరామర్శ



**గంభీరావుపేట సెప్టెంబర్0 3 (జనం సాక్షి):**
గంభీరావుపేట మండలం నర్మల ఎగువ మానేర్ వరదల్లో కొట్టుకపోయిన పంపుకాడి నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన కేకే మహేందర్ రెడ్డి ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని తెలిపారు. అలాగే వారికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వరదల్లో కొట్టుకుపోయిన నాగయ్య ఆచూకీ కోసం పోలీస్ ఎస్.డిఆర్ఎఫ్ రెవెన్యూ బృందాలు వెతికిన దొరకకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఎప్పటికప్పుడు వివరిస్తూ వారికి ప్రభుత్వం ద్వారా ఐదు లక్షల రూపాయలు కలెక్టర్ చేతుల మీదుగా అందించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేలా చూస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆ కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు. జిల్లా ఉపాధ్యక్షులు కొమిరిశెట్టి తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మట నరసయ్య. కాంగ్రెస్ సీనియర్ నాయకులు లచ్చయ్య ఓరుగంటి నర్సింలు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు వైద్య పరీక్షలు

- పాఠశాలను సందర్శించిన ఆర్ బి ఎస్ కే బృందం
- విద్యార్థులకు వైద్య పరీక్షలు

**శంకరపట్నం సెప్టెంబర్03 (జనంసాక్షి):**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు వైద్య పరీక్షలు నిర్వహించారు హుజురాబాద్ ఆర్ బి ఎస్ కే వైద్య బృందం ఆధ్వర్యంలో బుదవారం విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి టాబ్లెట్లు పంపిణీ చేశారు. బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత పై పలు సూచనలు చేశారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యంగా ఉంటారని ఆరోగ్యంగా ఉంటేనే విద్య సరిగా అబ్బుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ బి ఎస్ కే వైద్య బృందం డా.అక్షయ్, డా.సరిత, ఏఎన్ఎం సుధా, ఫార్మసిస్ట్ రమ పాల్గొని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.





## పంచాయతీ కార్మికుల నిరసన

- రెండు నెలలుగా జీతాలు లేవని ఆందోళన
- కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వానికి వినతి

**శంకరపట్నం సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**
కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు ఎలకపల్లి సారయ్య ఆద్వర్యములో వివిధ గ్రామాలా పంచాయతీల పారిశుద్ధ్య కార్మికులు సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం ఒక్కరోజు సమ్మెను నిర్వహించి పలు సమస్యలపై ఎంపిడిఓ కార్యాలయంలో కార్యనిర్వాహన అధికారి రాఘవేందర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. గత రెండు నెలలుగా జీతాలు రావడంలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా కార్మికులకు కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో అన్నీ గ్రామల పంచాయితీ కార్మికులు సిబ్బంధి పాల్గొన్నారు.

## కేజీబీవిని సందర్శించిన సీనియర్ సివిల్ జెడ్జి

- విద్యార్తులకు చట్టాలపై అవగాహన
- పాటశాల పరిశుభ్రతపై అసంతృప్తి
- సిబ్బంధిపై ఆగ్రహం పలు సూచనలు



**శంకరపట్నం సెప్టెంబర్03 (జనంసాక్షి)**
శంకరపట్నం కేజీబీవీ బాలికల విద్యాలయంను కరీంనగర్ సీనియర్ సివిల్ జడ్జి, లీగల్ సర్వీస్ సెక్రెటరీ కే.వెంకటేష్ సందర్శించారు. విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టంలో వారికి కల్పించబడిన హక్కులు భద్రతను తెలియజేశారు. అనంతరం హాస్టల్ వంటగదిని పరిశీలించి నాణ్యమైన కూరగాయలు రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని పాటశాల ఇన్‌ఛార్జ్ ప్రత్యేక ఆదికారి సరళకు పలు సూచనలు చెసారు. వారంలోగ సిబ్బంది పాటశాల ఆవరణను శుభ్రపర్చాలని లేకుంటే చర్యలు తప్పవన్నారు.

## గణనాథున్ని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి!

**రాయికల్ సెప్టెంబర్ 3(జనం సాక్షి)**
రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో బుధవారం రోజున పటేల్స్ యూత్ ఎంబారి వాడ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన భారీ గణనాధుని దర్శించుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ...గణపతి నవరాత్రుల ఉత్సవం భాగంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని గణపయ్య వేడుకున్నారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## మద్యం తాగి వాహనం నడిపిన ముగ్గురికి జైలు శిక్ష



**కరీంనగర్ (జనంసాక్షి):**
మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడిన ముగ్గురికి బుధవారం కోర్టు జైలు శిక్ష విధించింది. ఈ కేసును విచారించిన అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి శిక్షలను ఖరారు చేశారు. తమ్మిశెట్టి వరప్రసాద్ (26) కరీంనగర్ గౌతమ్ నగర్, మూడు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.1000 జరిమాన, దాసరగొండ రవి (34), మాన కొండూరు, రెండు రోజుల సాధారణ జైలు శిక్ష, తోట రాజ్ కుమార్ (53), రాంపూర్, ఒక రోజు సాధారణ జైలు శిక్ష విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినతరం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. మద్యం తాగి వాహనం నడపడం నేరం కాబట్టి, ఇలా పట్టుబడిన వారిని చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ తెలిపారు.



## విద్యార్థులు డిజిటల్ పరికరాలను ఉపయోగించినప్పుడు అప్రమత్తంగా ఉండాలి

**నాగిరెడ్డిపేట్,సెప్టెంబర్ 3 జనం సాక్షి.**
మండల కేంద్రంలోని గోపాలపేట తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులు డిజిటల్ పరికరాలను ఉపయోగిస్తున్నప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని నాగిరెడ్డిపేట సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భార్గవ్ గౌడ్ సూచించారు.తెలంగాణ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం ఎస్సై భార్గవ్ గౌడ్ బుధవారం సైబర్ భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓటిపి/పాస్‌వర్డ్‌ను పంచుకోవద్దని,అనధికార లింక్‌లను క్లిక్ చేయవద్దని,అనుమానాస్పద ఫైల్‌లను తెరవవద్దని మరియు పిన్‌ను ఇతరులతో పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు సైబర్ బెదిరింపులు మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.సోషల్ మీడియా యాప్‌లను ఉపయోగిస్తున్నప్పుడు మరియు వ్యక్తిగత ఫోటోలు %ూ% సమాచారాన్ని పంచుకునేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఎస్సై భార్గవ్ గౌడ్ విద్యార్థులను అప్రమత్తం చేశారు.నష్టం లేదా నష్టం జరగకముందే బాధితులను రక్షించడానికి అనుమానాస్పద కాల్‌లు,సందేశాలు, బెదిరింపులు,బ్లాక్‌మెయిల్ మొదలైన వాటిని స్థానిక పోలీసులకు నివేదించాలని విద్యార్థులకు చెప్పబడింది.సైబర్ మోసాల బాధితులకు మద్దతు ఇవ్వడానికి స్థానిక పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారు.సంస్థ ప్రిన్సిపాల్ రాంప్రసాద్,సబ్ ఇన్‌స్పెక్టర్‌ను జ్ఞాపికతో సత్కరించారు మరియు సెషన్ నిర్వహించినందుకు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి వనరులను కాపాడుకోవాలి



**రాజన్న సిరిసిల్ల బ్యూరో, సెప్టెంబర్ 3 (జనంసాక్షి)** ప్రకృతి వనరుల సంరక్షణను యువత బాధ్యతగా తీసుకోవాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య చైర్మన్ విమలక్క అన్నారు. బుధ వారం రెండవ రోజు "బహుజన బతుకమ్మ"పాట షూటింగ్ రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గోపాల్ రావుపల్లె గ్రామంలో "బహుజన బతుకమ్మ"పాట షూటింగ్ తో అరుణోదయ కళాకారులు సందడి చేశారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ సమాజంలో. జరుగుతున్నపరిణామాల పై యువత స్పందించాలని ప్రకృతి వనరుల పరిరక్షణ కోసం ఉద్యమించాలని కోరారు. గోపాల్ రావుపల్లె గ్రామంతో పాటు తాడూరు చెరువు ప్రాంతంలో బహుజన బతుకమ్మ పాటకు సంబంధించిన దృశ్యాలను చిత్రీకరించారు. కార్యక్రమంలో విమలక్క తో పాటు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య హైదరాబాద్ నగర అధ్యక్షులు రమేష్, రాకేష్, కళాకారులు అనిత, రాజేశ్వరి, బుల్లెట్ వెంకన్న పలువురు కళాకారులు పాల్గొన్నారు.

## చెట్లు నరికితే.. ఒక్కో వృక్షానికి రూ. లక్ష జరిమానా

## సుప్రీంకోర్టు సంచలన తీర్పు



**ముస్తాబాద్ సెప్టెంబర్ 03 (జనం సాక్షి)** :చెట్లను నరకడం పర్యావరణానికి తీవ్ర నష్టం కలిగిస్తుంది. దీనివల్ల వాతావరణంలో మార్పులు చోటుచేసుకుని.. వర్షాలు సరిగ్గా పడవు వాయు కాలుష్యం పెరుగుతుంది. ప్రజలు అనారోగ్యం పాలవుతారు. అందుకే చెట్లను నరకడం నేరం. ప్రతి ఒక్కరికీ పర్యావరణాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. చెట్లను నాటి. వాటిని సంరక్షించాలి. పర్యావరణాన్ని కాపాడితే మన భవిష్యత్తును మనం కాపాడుకున్నట్లేనని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. చెట్లు నరకడం మనిషిని చంపడం కంటే దారుణమని, పర్యా వరణానికి నష్టం కలిగించే వారిపై దయచూపరాదని సర్వోన్నతన్యాయస్థా నంవ్యాఖ్యాని ంచిం ది అక్రమంగా చెట్లు నరికితే ఒక్కోదానికి రూ. 1లక్ష జరిమానా విధించాలని స్పష్టం చేసింది

## సాలూర లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని పరిశీలించిన అధికారులు



**బోధన్, సెప్టెంబర్ 3 ( జనం సాక్షి )** : సాలూర గ్రామ శివారులోని లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని బుధ వారం ఇరిగేషన్ ఐడిసి అధికారులు పరిశీ లించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సాలూర ఎత్తిపోతల పథకంలోకి భారీగా వరద నీరు రావడం తో పానెల్ బోర్డు, మోటార్ల బేరింగ్ పోవడం, లిఫ్ట్ మొత్తం ఇసుకతో నిండిపోవడం, లీకేజీ సమస్యలు వంటి వాటిని అధికారులు పరిశీలించారు. వీటన్ని టికి సంబంధించి మరమ్మత్తుల కోసం అధికారులు అంచనాలు సైతం రూపొందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు సాలూరు ఎత్తిపోతల పథకం కమిటీ చైర్మన్ శివకాంత్ పటేల్, సాలూర సహకార సంఘం చైర్మన్ అల్లె జనార్ధన్ అల్లె రమేష్, నాగరాజు, సాయిలు, ఎత్తిపోతల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఈ నెల 9వ తేదీ నుంచి 11వరకు పాఠశాలల క్రీడలు

**రాయికల్ సెప్టెంబర్ 3(జనం సాక్షి):**ఈ నెల 9వ తేదీ నుంచి 11వరకు భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో అండర్ 14 మరియు 17 బాల బాలికలకు కబడ్డీ , ఖో ఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ నందు పోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి రాఘవులు గారు తెలిపారు. 9వ తేదీన అండర్ 14 మరియు 17 బాలికలకు, కబడ్డీ ఖో వాలీబాల్, 10వ తేదీన అండర్ 14 మరియు 17 బాలురకు కబడ్డీ ఖో ఖో వాలీబాల్ పోటీలు,11వ తేదీన అండర్ 14 మరియు అండర్ 17బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అండర్ 14 లో పాల్గొనే క్రీడాకారులు 1.1.2012 తరువాత జన్మించిన వారు, అండర్ 17 లో పాల్గొనే క్రీడాకారులు 1.1.2009 తర్వాత జన్మించిన వారు అర్హులు. ఇందులో పాల్గొనే క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్స్, డేట్ ఆఫ్ బర్త్ పత్రములతో ప్రధాన ఉపాధ్యాయుల సంతకం తో పాల్గొనవలెను. గమనిక. ఇందులో పాల్గొనే క్రీడాకారులు ఉదయం 9 గంటలకు తప్పనిసరిగా పాల్గొనవలెను. కబడ్డీ బరువు అండర్ 14 బాలికలు 48కిలోలు,బాలురకు 51కిలోలు లోపు ఉన్నవారు,అండర్ 17బాల బాలికలకు 55కిలోల బరువు లోపు ఉన్నవారు అర్హులు. పాల్గొనే క్రీడాకారులు ఈ నెల 6వ తేదీ లోపు ఎంట్రీ లు ఇవ్వగలరు. మిగతా వివరాలకు క్రిష్ణ ప్రసాద్ 9440037393 ని సంప్రదించగలరు.

# కెసిఆర్ ను బద్నాం చేయడమే కాంగ్రెస్ లక్ష్యంగా పెట్టుకుంది



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ను బద్నాం చేయాలనే దురుద్దేశంతో కాళేశ్వరం ప్రాజెక్టును సిబిఐ విచారణకు అప్పగించడం చాలా దురదృష్టకరమని బిఆర్ఎస్ నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు.బుధవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ "కాళేశ్వరం ప్రాజెక్టు అనేది తెలంగాణకు జీవనాధారమని రైతు కళ్లల్లో ఆనందం నింపిన అలాంటి అద్భుత ప్రాజెక్టుపై సిబిఐ విచారణ అనడం అంటే తెలంగాణ రైతు హృదయాన్ని దెబ్బతీయడమేనన్నారు. రైతుకు నీళ్లు అందించిన ఘనత కేసీఆర్ దేనని అలాంటి మహానేతను ఎలాగైనా బద్నామ్ చేసి, తెలంగాణలో టీఆర్ఎస్ ఉనికిని కూల్చేయాలనే కుట్రలు జరుగుతున్నాయని, తెలంగాణ ప్రజలు వాటిని గుర్తిస్తున్నారని అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సాక్షిగా కాళేశ్వరం కమిషన్ పేరిట బురద జల్లడం అత్యంత దుర్మార్గమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. "శాసన సభలో హరీశ్ రావు మాట్లాడుతుంటే 33 సార్లు అడ్డుకు న్నారని వాస్తవము కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు డైరెక్షన్‌లోనే ఈ రాష్ట్ర ప్రభుత్వం నడుస్తోందని తెలంగాణ ప్రజలు గ్రహిస్తున్నారన్నారు.కేసీఆర్ తెలంగాణ సాధించిన మహానాయకుడని. రాష్ట్రం ఉన్నంత వరకు ఆయన తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని రవి గౌడ్ స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో నాయకులు వడ్లూరి సాయి సూర్య, కాసర్ల శ్రీనివాస్, యశ్వంత్, అక్రమ్, మహేష్, మున్నా,వడ్లూరి వేణు, కోడం వెంకటేశం, పరకాల హర్షిత్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాక్ డేట్‌తో ఇవ్వకుంటే ఆమరణ దీక్ష తప్పదు



**యైటింక్లయిన్ కాలనీ సెప్టెంబర్ 03 (జనంసాక్షి) :** గత ఆరు ఏళ్లుగా ఒకే గ్రేడ్‌లో మగ్గుతున్నప్పటికీ సింగరేణి యాజమాన్యం మమ్మల్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదు, ఇప్పటికైనా సెప్టెంబర్ 2021 బ్యాక్ డేట్‌తో కూడిన గ్రేడ్‌సీ ప్రమోషన్ ఇవ్వాలని గ్రేడ్‌సీ ఆపరేటర్ల సాధన సమితి ప్రతినిధి సాలిగామ మల్లేష్ యాజమాన్యాన్ని కోరారు. బుధవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సింగరేణి వ్యాపితంగా ఒక రూల్, రామగుండం రీజియన్‌కు ఒక రూల్ ఏంటో అర్థం కావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. యావత్ సింగరేణి వ్యాప్తంగానే అత్యధిక ఉత్పత్తి చేస్తున్న రామగుండం రీజియన్ డంపర్ ఆపరేటర్ల పై ఇంతటి నిర్లక్ష్య వైఖరి సరికాదన్నారు. రామగుండం రీజియన్‌లో పనిచేస్తున్న 2017 నోటిఫికేషన్ ఆపరేటర్లకు ఏ తరహా అన్యాయం జరిగిందో, 2021 నోటిఫికేషన్ ద్వారా ఉన్న ఆపరేటర్లకు కూడా అదే అన్యాయం జరుగుతుందన్నారు. అత్యధిక ఉత్పత్తి చేయడమే రామగుండం రీజియన్ చేసుకున్న పాపమా అని సింగరేణి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. అనేక సంవత్సరాలుగా ఖాళీలు లేవంటూ కాలయాపన చేసిందన్నారు. గత కొద్దిరోజుల క్రితం గుర్తింపు సంఘంతో ఖాళీలతో సంబంధం లేకుండా టైం బాండ్ ప్రకారం గ్రేడ్‌లు ఇస్తామని ఒప్పందం చేసుకున్నారన్నారు. ఆ ఒప్పందం మేరకైనా ఆర్జీ రీజియన్‌లో ఉన్న మొత్తం మంది గ్రేడ్‌డి ఆపరేటర్లకు, గ్రేడ్‌సీ ప్రమోషన్లు ఇవ్వకపోవడంలో ఆంతర్యం ఏంటో తెలియడం లేదన్నారు. మొత్తం మందికి వర్తించేలా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా కేవలం 9 మందికే ఇవ్వడం దారుణమన్నారు. ఈ సెప్టెంబర్ మాసంలో గ్రేడ్‌సీ ప్రమోషన్లు ఇప్పిస్తామని గుర్తింపు చెప్పడం సంతోషమే కానీ బ్యాక్ డేట్‌తో ఇస్తేనే న్యాయం చేసినట్టు ఉంటుందన్నారు. సెప్టెంబర్ 2021 బ్యాక్ డేట్‌తో గ్రేడ్‌సీ నోటిఫికేషన్ ఇప్పించడం సాధ్యం కాకపోతే వదిలేయాలన్నారు. అవసరమైతే న్యాయస్థానాల ద్వారానో, ఆందోళన కార్యక్రమాల ద్వారానో బ్యాక్ డేట్ నోటిఫికేషన్‌ను తాము ఇప్పించుకుంటామని వారు స్పష్టం చేశారు. బ్యాక్ డేట్‌తో ప్రమోషన్ కల్పించాలన్నారు. ఒకవేళ కాదని మాకు ద్రోహం తలపెట్టే లేటెస్ట్ నోటిఫికేషన్ ఇస్తే ఆమరణ నిరాహార దీక్షకు పూనుకోవాల్సి ఉంటుందని ఆయన యాజమాన్యానికి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రేడ్‌సీ సాధన సమితి ప్రతినిధులు అరిగేల సత్యనారాయణ, బుడిగే క్రాంతి, వేల్పుల తిరుపతి, కిరణ్ కుమార్, రవి, పబ్బతి రాజిరెడ్డి, బండారి సాగర్, రాజశేఖర్, విజయ్ కుమార్, గుర్రం రవి, కురిమిళ్ళ రవి, శ్రీకాంత్, సాహిత్, మామిడి అశోక్, మునువర్ అలీ, శ్రీనివాస్ రావ్, సదానందం, కృష్ణ, సారంగి తదితరులు పాల్గొన్నారు.

## కథలాపూర్ మండలంలోని

## కమ్యూనిటీ కోర్డినేటర్ ల బదిలీలు

**కథలాపూర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**కథలాపూర్ మండలంలో ఎస్ ఇ ఆర్ పి కార్యాలయంలో పనిచేస్తున్న కమ్యూనిటీ కోఆర్డినేటర్లను సాధారణ బదిలీలు భాగంగా ఈనెల 29వ తేదీన డి. ఆర్.డి.ఓ. ఆధ్వర్యంలో జరిగిన బదిలీల్లో కథలా పూర్ మండలం యందు పనిచేసిన రాజేందర్ సీసీ (ఇప్పపెల్లి క్లస్టర్ ) నుండి ఇబ్రహీంపట్నం మండలం కు మరియు అశోక్ సిసి, (తా%శీ%ద్యాల క్లస్టర్ ) నుండి మల్యాల్ కు బదిలీ కావడం జరిగింది. అలాగే వారి స్థానంలో కొత్తగా ఇప్పపల్లి క్లస్టర్ ఎం.ఎస్.సి.సి విజయనిర్మల, తండ్రియాల క్లస్టర్ సీసీగా అంజయ్య ను నియమించారు అలాగే కథలాపూర్ క్లస్టర్ సీసీగా తిరుపతి సారంగాపూర్ నుండి, దుంపేట క్లస్టర్ సీసీగా ఏ.రాజు మల్లాపూర్ నుండి రావడం జరిగింది. గత పది సంవత్సరాల నుండి ఎస్.ఇ. ఆర్.పి సంస్థలో బదిలీ లు లేకపోవడం లో పనులు వెనుకబడి పోతున్నాయని ఎస్.సి.ఆర్.పి సీఈవో ఈమధ్యనే ఏ.పీ.ఎం. ల బదిలీలు పూర్తి చేయడం జరిగిందని తెలియజేశారు ఎస్.సి.ఆర్.పి కార్యక్రమాలు నూతన ఉత్తేజంతో పని చేయుటకు ఈ బదిలీలు సహకరిస్తాయని ఎపిఎం రాజయ్య తెలియజేశారు.

## గణపయ్య సన్నిధిలో అన్నదాన కార్యక్రమం

## పాల్గొన్న ఎమ్మార్వో, పట్టణ సీఐ



**హుజురాబాద్, సెప్టెంబర్ 3 (జనం సాక్షి)** :గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కాకతీయ కాలనీ లోని గణపతి మండపం వద్ద బుధవారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్, ఎమ్మార్వో కనక య్యలు ముఖ్యఅతిథిగా హాజరై భక్తులకు స్వయంగా వారే వడ్డించారు. అనంతరం వారు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో విఘ్నేశ్వరుని పూజించాలని అన్నారు. హుజరాబాద్ పట్టణ ప్రజలకు విఘ్నే శ్వరునీ ఆశీస్సులతో సకల లాభాలు కలగాలని కోరుకున్నారు. నిమజ్జన సమయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా ఊరేగింపు సమయంలో విద్యుత్ తీగల విషయంలో జాగ్రత్తలు వహించాలన్నారు. అలాగే యువత నిమజ్జనం సమయంలో మత్తు పానీయాలు సేవిం చకుండా నిష్ఠగా గణపతి నిమర్జనం చేయాలని విజ్ఞప్తి చేశారు. భక్తులకు జున్నోజు సంధ్య-సందీప్, తేజ -సంపత్, అనుపమ - శ్రీధర్లు సంయు క్తంగా అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై లు యూనస్ శరణ్య, జోన్నోజు లవన్, తిప్పర్తి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి



**మంథని, (జనంసాక్షి) :** సహకార సంఘం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ సహకార స్ఫూర్తిని కొనసాగించిన దార్శనీకుడు మాదాడి సత్యనారాయణ రెడ్డి అని నాఫ్స్కాబ్, కరీంనగర్ డీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బ్యాంకు సీఈఓ సత్యనారాయణ రావు, మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. బుధవారం కరీంగనర్ లో కెడిసిసి బ్యాంక్ మాజీ ఉపాధ్యక్షులు, మంథని మాజీ సింగిల్ విండో చైర్మన్ మాదాడి సత్యనారాయణ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ.. సత్యనారాయణ రెడ్డి రాజకీయాల్లో చాలా అరుదుగా ఉంటూ ఒక విలక్షణమైన వ్యక్తిత్వం కలిగిన నాయకుడు అని అన్నారు.సత్యనారాయణ రెడ్డి సింగిల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షులుగా ఎన్నికై మంథని ప్రాంత రైతులకు సంఘం ద్వారా వివిధ రకాల రుణాలు అందించడం జరిగిందని అన్నారు. అంతేగాకుండా పెంకుటిల్లులో ఉన్న సంఘ కార్యాలయానికి సత్యనారాయణ రెడ్డి, అప్పటి పాలకవర్గం సమిష్టి కృషితో పక్కా భవన నిర్మాణం కోసం డిసిఎంఎస్ భూమిని అతి తక్కువ ధరకు కొనుగోలు చేసి కార్యాలయ భవన నిర్మాణం, గోదాం నిర్మాణం చేపట్టారని అన్నారు. అంతేగాకుండా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హాయాంలో అప్పటి పౌర సరఫరాల శాఖ మంత్రి, ప్రస్తుత ఐటీ, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారం తో సహకార సంఘాల ద్వారా వరి ధాన్యం కొనుగోళ్లు నిర్వహించడానికి కేంద్రాల మంజూరు తీసుకువచ్చి విజయవంతంగా నిర్వహించారన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో కూడా రైతులకు ఎరువుల కొరత లేకుండా తీర్చిన ఘనత సత్యనారాయణ రెడ్డి దని అన్నారు. అలాగే సత్యనారాయణ రెడ్డి హాయాంలో వెంకటాపూర్ లో గోదాం నిర్మాణం కోసం భూమి కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సత్యనారాయణ రెడ్డి స్ఫూర్తిని కొనసాగిస్తూ సహకార సంఘాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కెడిసిసి మాజీ డీజీఎం రవీందర్ రావు, మాజీఎంపీపీ మాదాడి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తి దిగుమతి సుంకం జీఓ ఉపసంహరించుకోవాలి

### కిసాన్ మోర్చా నాయకులు



**రామగుండం, జనంసాక్షి :**అమెరికా సామ్రాజ్య వాదులకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం పత్తి పై దిగుమతి సుంకాన్ని తొలగిస్తూ జీఓ జారీ చేసిందని. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఈ జీఓ ను ఉపసంహరించుకోవాలని. సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు డిమాండ్ చేసారు. ఎస్ కే ఎం కేంద్ర రాష్ట్ర పిలుపులో భాగంగా బుధవారం. అంతర్గాం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టి తహసీల్దార్ తూమ్ రవీందర్ పటేల్ కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. పత్తి పంటకు కనీస మద్దతు ధర రూ 10.075 నిర్ణయించాలని. రైతులకు సంపూర్ణ రుణమాఫీ చేయాలని. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ 25 లక్షల పరిహారం ఇవ్వాలని. వర్షాలతో పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వాలని. ప్రతి రైతుకు సకాలంలో ఎకరాకు 3 బస్తాల యూరియా ఇవ్వాలని డిమాండ్ చేసారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్ భీమయ్య. ఎం చంద్రయ్య. నర్సింగారావు. వెంకన్న. మల్లేష్. శంకర్ తెజేశ్వర్. ఓదెలుపాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### నిజామాబాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి

### ఎరువుల గోడౌన్, పల్లె దవాఖానను తనిఖీ చేసిన కలెక్టర్



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :**నిజా మాబాద్ జిల్లా వ్యాప్తంగా అధికా రులు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజామా బాద్ జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణా రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని జక్రాన్ పల్లి, డిచ్ పల్లి మండ లాలలో కలెక్టర్ బుధవారం ఆకస్మి క తనిఖీలు చేశారు. డిచ్పల్లి మండలం నడిపల్లి గ్రామం లోని పల్లె దవాఖానాను సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, సీజనల్ వ్యా ధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ జక్రాన్పల్లి మండలం పడకల్ గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించారు. ఈ సీజన్ లో ఇంకా ఎంత మొత్తంలో యూరియా ఎరువుల అవసరం పడుతుందని ఆరా తీశారు. స్టాక్ కొంత మిగిలి ఉండగానే, ఇండెంట్ పెట్టి కొత్త స్టాక్ తెప్పించుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి దేవికకు సూచించారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉండేలా ఇప్పటి నుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. కాగా, పడకల్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల ప్రగతి గురించి కలెక్టర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాకేష్ ను అడిగి తెలుసుకున్నారు. ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులు అందరూ నిర్మాణాలు చేపట్టేలా క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లకు మార్కింగ్ చేసిన ఎంపిడిఓ

**పిట్లం సెప్టెంబర్ 03(జనం సాక్షి)**పిట్లం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీలో బుధవారం రోజున ఎంపిడిఓ రఘు ఇందిరమ్మ ఇళ్ల కు మార్కింగ్ చేయడం జరిగింది . ఎంపిడిఓ రఘు మాట్లాడుతూ లబ్దిదారులు వీలైన త్వరగా పనులను ప్రారంభించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాం, సీనియర్ నాయకులు రాంరెడ్డి , మోహన్ రెడ్డి , బలరాం , ఇందిరమ్మ ఇంటి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .



## జమ్మికుంటలో అన్ని గ్రామాల హమాలీల విస్తృతస్థాయి సమావేశం



**జమ్మికుంట, సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**ఆల్ మండల హమాలి యూనియన్ సిఐటియు జిల్లా 12వ మహాసభలను జయప్రదం చేయాలని గురువారం జమ్మికుంట మండలం లోని అన్ని గ్రామాల హమాలీల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశంను మండల కేంద్రంలోని సిఐటియు ఆఫీసులో జరిపారు.ఈ కార్యక్రమానికి సిఐటియు ఆల్ మండల్ హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల కాలంలో ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలు ముందుకు తీసుకువస్తుందని, అదేవిధంగా దశాబ్ద కాలంలో కార్మికులు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ కార్మిక వర్గాన్ని బలిచ్చే నాలుగు లేబర్ కోట్లు తీసుకురావడం జరిగిందన్నారు. ఈ చర్యలు భారత రాజ్యాంగంలో ఆర్టికల్స్ 19, 21, 21, 24, 29 కి విరుద్ధమైనదని, కోడ్స్ అమలు జరిగితే కార్మిక సంఘాలు ఏర్పాటు అష్టతరం అవు తుందని, కార్మికుల సమిష్టి బేరా సారాలు శక్తి నిర్వీర్యం చేయబడు తుందని, ఉద్యోగ ఉపాధి భద్రత కోల్పోతా రన్నారు. కార్మిక శాఖ కూడా నిరీక్షణ విరియం చేయబడు తుందని, కావున పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, పనిభారం తగ్గించాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దు చేయాలని ఈ మహాసభలలో చర్చించి రాబోవు రెండు సంవత్సరాల కాలం లో పోరాటాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జమ్మికుంట మండలం హమాలి యూనియన్ కమిటీ వేసుకోవడం జరిగిందన్నారు. ఈ కమిటీలో ఆల్ మండల్ హమాలి యూనియన్ మండల అధ్యక్షులుగా జక్కుల రమేష్ యాదవ్ ను, కార్యదర్శిగా ముద్దమల్ల కుమార్ ను, కోశాధికారి గా రాచపల్లి ఐలయ్యను అలాగే కమిటీ సభ్యులుగా చల్లకుమార్,ఎం.రాజయ్యలు ఎన్నిక కాబడ్డారు.

## చించోలి ఎస్ఎంసీ చైర్మన్ మృతి



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పిరాయిల సాయవ్వ అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం పిరాయిల సాయవ్వ గత మూడు రోజుల క్రితం జ్వరం రావడంతో అనారోగ్యానికి గురైందని తెలిపారు. దీంతో ముందుగా ఆమెను బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించారని, అక్కడి నుండి నిజామాబాద్ కు తరలించగా చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వారు తెలిపారు. ఇదిలా ఉండగా పిరాయిల సాయవ్వ భర్త బస్వయ్య మహారాష్ట్ర నుండి ఇల్లరికం రాగా అయన గతంలనే చిన్న వయసులో ఉన్నప్పుడే చనిపోయారు. సాయవ్వ తండ్రి రామయ్య సైతం తన చిన్నతనంలోనే మరణించాడు. ప్రస్తుతం సాయవ్వ కూడా మృతి చెందడంతో ఆమె ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె అనాధలుగా మిగిలిపోయారు. వీరికి వారి అమ్మమ్మ గంగవ్వ మాత్రమే పెద్దదిక్కుగా మిగిలింది. ఈ హృదయ విధారక ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీల్లో

### జిల్లా విజేతలు



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్3( జనం సాక్షి)** సిరిసిల్ల జిల్లా కు చెందిన ఐదుగురు విద్యార్థిని విద్యార్థులు జాతీయ స్థాయికి బాక్సింగ్ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించారు తమిళనాడు రాష్ట్రంలోని చెన్నై నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన జాతీయ స్థాయి కిక్ బాక్సులు మాస్టర్ వద్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాల్గొని పథకాలు సాధించారు విద్యార్థిని విద్యార్థులైన గజ్జల స్పేదిక, యుతిక, శివేష్ , షేక్ అజార్ మొహిద్దీన్ లను పలువురు అభినందించారు.

## ఐకెపి సీసీ ని సన్మానించిన పూర్వ విద్యార్థులు



మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలో ఐకెపి సీసీగా బదిలీపై వచ్చిన చేలకలపల్లి భిక్షపతి ని బుధవారం పూర్వ విద్యార్థులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ హైస్కూల్ 1998-1999 బ్యాచ్ మిత్రులు నాయిని గంగాధర్, జాబు సతీష్ కుమార్, కోలేటి శివ కుమార్, రేవెల్లి శంకర్, పిట్టల తిరుపతి, మెదగొని విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ గ్రంథాలయం ప్రారంభం



**గోదావరిఖని, జనంసాక్షి :**మాల సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో జన విజ్ఞాన పరిషత్ కమ్యూనిటీ గ్రంథాలయమును గోదావరిఖని మాతంగి కాంప్లెక్స్ నందు ప్రారంభోత్సవం చేయడం జరిగింది. డాక్టర్ బి.మోహన్ రావు ,కృష్ణమూర్తి సీఐ, డాక్టర్ దయానంద, టీం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బద్దం డానియల్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి గ్రంథాలయాన్ని ప్రారంభించారు.డానియల్ ప్రసంగిస్తూ గ్రంథాలను జ్ఞానానికి నిలయము, పుస్తకము మనకు నిజమైన స్నేహితులాంటివాడు, చదువులే వ్యక్తిత్వ వికాసము సమాజాభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు చిన్నపిల్లల నుండి పెద్దల వరకు అందరు గ్రంథాలయమును ఉపయోగకరమని గుర్తు చేయాలనే పేద పిల్లలు చదువుకొని ప్రజలకు కావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు ఎరుకల లక్ష్మణరావు,మాల సంఘం ప్రధాన కార్యదర్శి మర్రి ఐలయ్య, టీం పెద్దపెల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, రామగుండం నియోజకవర్గం పాల సంఘం అధ్యక్షులు మాలం మధు మల్లేశం, వీరితో పాటు ముక్క సుదర్శన్, దేవ వెంకటేశం, పడమండ శ్రీహరి, మాల సంఘం సమన్వయకర్త నంది నరేష్, పిట్టల వెంకటి, కొండ సురేష్, జూపాక పోష%శీ%, తుమ్మటి ఆనంద్, దాసరి రాజు, దాసరి రమేష్, నూకల మండి, బొమ్మక వెంకటేశ్వర్లు, అందుగుల లింగయ్య, దాసరి కిష్టయ్య, అధిక సంఖ్యలో మాల కుల బంధువులు పాల్గొన్నారు.

## మరణించిన సొసైటీ సభ్యుడికి జేపీఏ చెక్కు పంపిణీ



**ఎడపల్లి, సెప్టెంబర్ 3 ( జనంసాక్షి ) :** జాన్కంపేట్ సహకార సంఘంలో రుణ సభ్యులుగా ఉన్న పిట్ల గంగాధర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా సొసైటీ సభ్యులకు అందించే జేపీఏ ఇన్సూరెన్స్ రెండు లక్షల చెక్కును బుధవారం సహకార సంఘం చైర్మన్ మిద్దె నరేందర్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ దాసరి ఒడ్డెన్న, డైరెక్టర్లు గద్ద పెద్ద సాయన్న , ఓర్సు సాయిలు, సహకార సంఘం కార్యదర్శి గంగారెడ్డి, సిబ్బంది ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు



**రామగుండం, జనంసాక్షి :**అంతర్గాం మండలంలోని మొర్మూర్ మోడల్ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం పోషకాహర వారోత్సవాలను. అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు సంపూర్ణ ఆహారం అని. వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండ వేయించలని. గర్భిణీలు. బాలింతలు ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు చేయించాలని. పప్పులు. ఆకుకూరలు. పాలు. జామ కాయలు. సీతాఫలం. బొప్పుడికాయ లాంటి పండ్లు. పౌష్టికాహారం తప్పకుండ తీసుకోవాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు.అలాగే ఐదుగురు గర్భిణీలకు శ్రీమంతాలు. ఇద్దరు చిన్నారులకు అన్నప్రాసన చేసారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కమల. హెల్త్ సూపరవైజర్ పుష్పలత. లక్ష్మి. శిరీష. అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన వాత్సల్య ఫౌండేషన్



**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)** రాజన్న సిరిసిల్ల జిల్లా సివిల్ ఆస్పత్రిలో ఓ పేషెంట్ కు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరం ఉండగా వాత్సల్య ఫౌండేషన్ సభ్యులు గణేష్ రక్తం అందించి ఆదుకున్నారు. నాలుగుసార్లు రక్తదానం చేసిన గణేష్ ను ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆకారపు సుధాకర్ ఆయనను అభినందించారు. రక్తదానం చేయడం వల్ల యువత ఆరోగ్యంగా ఉంటారని పలు సూచనలు ఇచ్చారు.

## విద్యార్థి దశ నుండే సైబర్ నేరాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలి

### సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ



**జగిత్యాల బ్యూరో సెప్టెంబర్ 3 ( జనం సాక్షి )**జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ గారి ఆదేశాలమేరకు సైబర్ నేరాలు నివారణ , సైబర్ భద్రత అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున లిసైబర్ జాగక్త దివాస్లి అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ గారి ఆధ్వర్యంలో ఈ రోజు స్థానిక %వాఖచీ=% డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాల నివారణ పై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ గారు మాట్లాడుతూ...నేటి డిజిటల్ యుగంలో సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు. యువత ఎక్కువగా సోషల్ మీడియా, ఆన్లైన్ గేమ్స్, బ్యాంకింగ్ యాప్‌లు, డిజిటల్ లావాదేవీలను వినియోగిస్తున్నందున వారిని టార్గెట్ చేస్తూ నేరస్తులు కొత్త కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో వాట్సఅప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు.ఈ యెక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది అన్నారు. విద్యార్థులకు ముఖ్యంగా ఈ అంశాలపై అవగాహన కల్పించారు:*%RTA eChallan Fraud%:లికొంతమంది నకిలీ %SMS% ýñ<‘ %Whats App% మెసేజ్‌లు పంపిస్తూ, మీ వాహనంపై పెండింగ్ ఛలాన్ ఉందని చెప్పడం జరుగుతుంది అటువంటి లింకులు క్లిక్ చేస్తే మీ బ్యాంక్ వివరాలు మోసగాళ్లకు వెళ్ళే ప్రమాదం ఉంటుంది కావున పెండింగ్ ఛలాన్ వివరాలు ఎల్లప్పుడూ అధికారిక %=ూా% వెబ్‌సైట్ లేదా పార్కింగ్/ట్రాఫిక్ విభాగం అధికారిక యాప్ ద్వారానే చెక్ చేయాలి.%Fake Profile Scam%:kþwŸýÙ మీడియా లేదా మ్యాట్రిమోని సైట్లలో నకిలీ ప్రొఫైల్‌లు సృష్టించి స్నేహం పెంచి డబ్బు కోరే ఘటనలు పెరుగుతున్నాయి కావున పరిచయం లేని వ్యక్తులతో ఆర్థిక లావాదేవీలు చేయకూడదు. అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలి.%Fake Customer Services (Online bookings%):లికొన్ని నకిలీ కస్టమర్ కేర్ నంబర్లు లేదా బుకింగ్ లింకులు ఇచ్చి డబ్బు వసూలు చేస్తున్నారు.ఎల్లప్పుడూ అధికారిక వెబ్‌సైట్/యాప్ ద్వారానే బుకింగ్‌లు చేయాలి. గూగుల్‌లో కనిపించే కస్టమర్ కేర్ నంబర్లను నమ్మకూడదు.అలాగే సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నెంబర్ లేదా %షుషు.ఎఎవతీఎతీఅఎవ.స్త్రశీజ.అఅ% వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలని సూచించారు. తక్షణం సమాచారం ఇవ్వడం వలన బాధితులు తమ డబ్బు తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ సేఫ్టీ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని, డీఎస్పీ గారి సూచనలను గమనించి ఆచరణలో పెట్టాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో డిఎస్పి రఘు చందర్ ,టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ , సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ ,దినేష్ మరయు సైబర్ క్రైమ్ సిబ్బంది ,కళాశాల అధ్యాపకులు, 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ,కల్యాణ లక్ష్మి,చెక్కుల పంపిణీ



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని బుధవారం రోజు గాయత్రి ఫంక్షన్ హాల్ లో,ఎమ్మార్వో మారుతి రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి 94 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ 56 మందికి మొత్తం ఒక కోటి 96 లక్షల రూపాయలను లబ్ధిదారులకు అందజేశారుఏఎంసి చైర్మన్ కొమ్మిరి శెట్టి విజయ, మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం, రేషన్ కార్డుల, సన్నబియ్యం పథకాలు విజయవంతం అయ్యాయని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుంద న్నారు, చెక్కులు మంజూరుకి కృషిచేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలకు ప్రత్యేకత ధన్యవాదాలు తెలిపారుఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు హమీద్,, జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ ప్రతినిధి హర్ష హనుమాన్లు, ఏం సి డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, పాల్గొన్నారు,

## కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రం పరిధిలోని రామ్ నగర్ కి చెందిన కాంగ్రెస్ నాయకులు మేడ తిరుపతి మేన అల్లుడు, చీటి వినోద్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్ బుధవారం పరామర్శించి వారికి 25 కేజీల బి య్య ం తో పాటు నిత్యవసర సరుకులు చేశారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు దాసరి గట్టయ్య, సయ్యద్ ఇక్బాల్, మల్యాల తిరుపతి, గడప కృష్ణమూర్తి, బోనాల సత్యం, చాట్ల గట్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ఆవరణలో పిచ్చి మొక్కలు తొలగించిన ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు

**గోదావరిఖని, జనంసాక్షి :**స్థానిక యూనివర్సిటీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మెగా స్పెషల్ క్యాంప్ 3వ రోజు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. క్లీన్ అండ్ గ్రీన్ లో భాగంగా కళాశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలు తొలగించారు. అంతర్గత రోడ్లకు ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించి రోడ్లను శుభ్రపరిచారు. కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పూర్తి స్థాయిలో ఉత్సాహంగా పని చేశారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకి ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్, పీ జీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా ప్రసాద్ బాబు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఏ సాంబశివ రావు, రెండవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా ఎం నరేష్, మూడవ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డా డి కిరణ్మయి పాల్గొని వాలంటీర్లను ప్రోత్సహిస్తూ, అభినందిస్తూ మాట్లాడారు. ఎక్కువ సంఖ్యలో వాలంటీర్లు మెగా స్పెషల్ క్యాంప్ లో పాల్గొని నా కోసం కాదు మీ కోసంలి అనే ఎన్ఎన్ ఎస్ ఎస్ నినాదాన్ని సార్థకం చేస్తున్నారని అన్నారు.



# ఏఎంసి చైర్మన్ లకు నిధులు విధులు వెంటనే ఇవ్వాలి



## ఏఎంసీ చైర్మన్ చేలుకల తిరుపతి

**రుద్రంగి సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**హైద్రాబాద్ మేడ్చల్ లో శుభమస్తు ఏసి ఫంక్షన్ హాల్లో బుధవారం జరిగిన రాష్ట్ర స్థాయి మార్కెట్ కమిటీ చైర్మన్ ల సమావేశానికి ఉమ్మడి కరీంనగర్ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ లు హాజరైనారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ల సంగం రాష్ట్రస్థాయి చైర్మన్, వైస్ చైర్మన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర చైర్మన్ ల సంఘం అధ్యక్షునిగా ముప్ప గంగారెడ్డి, వైస్ చైర్మన్ గా మధుసూదన్ రెడ్డి ని రాష్ట్రంలో ఉన్న పలు వ్యవసాయ చైర్మన్ లు వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ లను నియమించినది రాష్ట్ర ప్రభుత్వం కానీ నిధులు, విధులు లేకుండా కేవలం అలంకారప్రాయంగా ఆఫీసులో కూర్చి, జేబులో పచ్చ పెన్ను తప్ప ఇంతవరకు మార్కెట్ కమిటీలకు నిధులు విధులు ఇవ్వలేదని తక్షణమే మార్కెట్ కమిటీలకు నిధులు విధులు ఇచ్చి ప్రజా ప్రభుత్వం చైర్మన్ లను ఆదుకోవాలన్నారు. నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ ల సంఘం అధ్యక్షుడు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ఏఎంసీ చైర్మన్ ల సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు ఏఎంసీలకు వచ్చే విధంగా ప్రభుత్వంతో మాట్లాడతానని ఏఎంసీ చైర్మన్ ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానన్నారని రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఏఎంసీ చైర్మన్ ల తో పాటు వేములవాడ ప్రాంత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు రొండి రాజు,కచ్చకాయల ఏళ్లన్న,కూన గోవర్ధన్,జీ.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# సిబిఐ భయంతో పుట్ట మధు మతిస్థిమితం లేకుండా మాట్లాడుతున్నాడు

## జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు జడ్పిటిసి చొప్పరి సదానందం



**ముత్తారం సెప్టెంబర్ 03(జనంసాక్షి)** గట్టు రామారావు నాగమణి దంపతుల హత్య కేసును సిబిఐ కి అప్పగింపడంతో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు భయంతో మతిస్థిమితం కోల్పోయి మాట్లాడుతున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్య క్షుడు చొప్పరి సదానందం అన్నారు. బుధవారం రోజున ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ దేశవ్యా ప్తంగా సంచలనం సృష్టించిన పట్టపగలు నడిరోడ్డుపై అతికిరాతకంగా నరికి చంపిన లాయర్ దంపతుల( వామనరావు%-%నాగమణి)ల హత్య కేసును సిబిఐ కి అప్పగించడంతో ఏం చేయాలో తెలియక రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు మాట్లాడుతున్నాడని అన్నారు .బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్ననాళ్ళు కమిషన్ల కోసం కక్కుర్తి పడి బ్యారేజీల కింద భూములు కోల్పోయిన రైతులు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళనలు చేస్తే అధికార మదంతో పోలీసులతో థర్డ్ డిగ్రీ ప్రయోగించిన నీ నీచపు చరిత్ర మంథని రైతులు ఇంకా మరువలేదని,పుట్ట మధు అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో ఏనాడు మంథని నియోజకవర్గంలో పంట నష్టం పరిహారం ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు.ఒకవైపు ఆపరేషన్ సింధూర్ తో విదేశాల నుండి రావాల్సిన యూరియా మన దేశానికి సరిపడా రాలేదని కేంద్ర ప్రభుత్వాలు చెప్తుంటే,ఇక్కడ చదువు లేని మిడిమిడి జ్ఞానంతో రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేని యూరియా నిల్వలను సైతం మంత్రి శ్రీధర్ బాబుకు అంటగట్టడం అజ్ఞానానికి నిదర్శనం అని అన్నారు.సరస్వతీ నిలయంగా ఉన్న మంథని నియోజకవర్గాన్ని,రక్తసిక్తంగా మార్చిన రౌడీ రాజకీయాలు వద్దని పలుమార్లు మంథని ప్రజలు బుద్ధి చెప్పినా వ్యక్తిత్వాన్ని మార్చుకోకుండా రౌడీ చేష్టలు చేస్తూ తన అజ్ఞానపు బుద్ధిని ప్రదర్శిస్తు దుద్దిల్ల కుటుంబం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.మరోసారి దుద్దిళ్ల కుటుంబం పై పిచ్చి మాటలు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.సీబీఐ విచారణ లో శిక్ష తప్పదని అన్నారు.ఈ కార్యక్రమంలో కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, డైరెక్టర్లు బొల్లినేని బుచ్చంరావు,జాగిరి సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్కతట్ల వినీత్,బీసీ సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గాదం శ్రీనివాస్,మాజీ సర్పంచులు మెడగొని సతీష్,వకుల ారాణి శంకర్,మాజీ ఎంపీటీసీ మల్యాల రాజయ్య,కాంగ్రెస్ నాయకులు మోహన్ రెడ్డి,పెగడ కుమార్,తాళ్లపల్లి కుమార్,రాపల్లి రాజయ్య,అంబటి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

# భవన నిర్మాణ కార్మికుల ప్రమాద బీమాను పెంచిన రాష్ట్ర ప్రభుత్వం



**మంథని, (జనంసాక్షి) :** భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా అందించే ఇన్సూరెన్స్ పెంచిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, కు భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి కార్మికులతో కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రామగిరి మండలం కల్వచర్ల భవన నిర్మాణ కార్మికుల కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు ఆందోళన కార్యక్రమాలు చేసిన పట్టించుకోలేదని ఇచ్చిన హామీలు కూడా అమలకు నోచుకోలేదని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కార్మిక కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడే యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ ను 6 లక్షల నుండి 10 లక్షలకు గాను సాధారణ మరణం 1లక్షా నుండి 2 లక్షలు ,శాశ్వత అంగవైకల్యం 5 లక్షలు, పెంచినందుకు చిలువేరు స్వామి హర్ష వ్యక్తం చేశారు. భీమ పెరుగుదలలో బి.ఎన్.ఆర్.కె.ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపెల్లి చంద్రం, రాష్ట్ర ప్రభుత్వంతో కార్మిక శాఖ మంత్రి తో పలమార్లు చర్చించి పెరుగుదలకు కృషి చేసినందుకు వారి సేవలు అభినందనీ యమ న్నారు. ప్రమాదంలో చనిపోయిన కార్మికులకు త్వరగా ఇన్సూరెన్స్ సొమ్ము అందేలా జాప్యం జరగకుండా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అన్నారు.సంక్షేమ పథకాల ద్వారా అందించే మ్యారేజ్ గిఫ్ట్, మరియు మిటర్నటీ బెనిఫిట్ 30 వేల నుండి లక్ష రూపాయల కు పెంచాలని, అలాగే 55 వయసు పైబడిన కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా 10 వేల పెన్షన్ సౌకర్యం కూడా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్కే షరీఫ్,బైరి శంకర్, కుసుమ సురేష్, వెంగళ రాములు, కార్మికులు సంతోష్, సారయ్య, రోశయ్య, విష్ణువర్ధన్, సంతోష్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో అంగన్వాడీల పరిశీలన



**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :** మహిళా శిశు సంక్షేమ శాఖా జిల్లా సంక్షేమ అధికారి ఆధ్వర్యంలో సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సపోషిత్ గ్రామ పంచాయతీ అభియాన్ లో ఎన్నిక కాబడిన మునిపల్లి, నల్లూరు దుబ్బ తాండ, వెంకటాపూర్ గ్రామాలలో రాజస్థాన్ నుండి వచ్చిన ఓం ప్రకాష్ డిప్యూటీ డైరెక్టర్, సిడిపివో రావత్ రామ్, స్టేట్ కోఆర్డినేటర్ మెర్విన్ పాల్గొని మూడు రోజుల నుండి క్షేత్ర స్థాయిలో అంగన్వాడీ కేంద్రాలలో గమనించిన అంశాల గురించి సీడీపివో లకు, సూపర్ వైజర్ లకు పోషణ్ అభియాన్ సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. పోషణ్ ట్రాకర్ లో నింపబడిన వివరాల ఆధారముగా సపోషిత్ గ్రామ పంచాయతీ లు ఎన్నిక కాబడతాయని, కాబట్టి సరైన వివరాలు నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్యాలయం నుండి వచ్చిన ఎక్బాల్ కి జల్లాకి మంజూరు ఐన 300 అంగన్వాడీ కేంద్రాలలో న్యూట్రి గార్డెన్ లు పెంచడానికి సహాయ సహకారాలు అందించాలని జిల్లా సంక్షేమ అధికారి కోరారు.

# పాఠశాలను, ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన తహాసిల్దార్



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** పెద్ద కొడప్గల్ మండలంలోని కాటేపల్లి తాండ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను బుధవారం తాహసిల్దార్ అనిల్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంలో పాఠశాలలో విద్యార్థుల కోసం తయారు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. తదనంతరం కాటేపల్లి గ్రామంలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పేషంట్లకు మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, తదితరులు ఉన్నారు.

# ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలింగ్ బూత్ సమావేశానికి బయలుదేరిన మండల బిజెపి నాయకులు




**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 03 (జనం సాక్షి).**తంగళ్ళపల్లి మండలం నుండి భారతీయ జనతా పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలింగ్ బూత్ సమావేశానికి మండల బిజెపి అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నాయకులు బయలుదేరి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బిజెపి నూతన అధ్యక్షునిగా రామచందర్ రావు నియమితులైన తర్వాత తొలిసారిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు పోలింగ్ బూత్ అధ్యక్ష, కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా కరీంనగర్ వరకు బయలుదేరామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్స్ కోల ఆంజనేయులు, మండల ప్రధాన కార్యదర్శిలు ఇటుకల రాజు, ఉపాధ్యక్షుడు రెడ్డిమల్ల ఆశీ ర్వాద్, జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజిరెడ్డి, కసిగంటిరాజు,శక్తి కేంద్రం ఇన్చార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## సిఐటీయు నాయకులు నర్సింగరావు

**రామగుండం, జనంసాక్షి :**గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటీయు మండల కన్వీనర్ ఆడారి నర్సింగ రావు అన్నారు. సిఐటీయు ఆధ్వర్యంలో బుధవారం అంతర్గాం మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టి. ఎంపిడిఓ వేణు మాధవ్ కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలనీ. ప్రభుత్వం ప్రకటించిన విదంగా గ్రీన్ ఫౌండ్ ద్వారా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు దొంతుల పోచం. మల్లేశమ్. సురేష్ .తూడూరి శ్రీనివాస్. పెంద్రు మల్లారెడ్డి. భీమయ్య. శ్యామ్ లక్ష్మి.తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌జిఎఫ్ క్రీడల్లో సత్తా చాటిన ఐపీఎస్ విద్యార్థులు



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో మూడు రోజులపాటు జరిగిన మండల స్థాయి క్రీడల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభ కనబర్చి సత్తా చాటారు. మండల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో అండర్- 14 బాలికలు మొదటి బహుమతి, అండర్ -14 బాలురు మొదటి బహుమతి, వాలీబాల్ పోటీలలో అండర్- 14 బాలికలు రెండో బహుమతి, అండర్ 17 బాలికలు రెండవ బహుమతి సాధించారు. అలాగే ఖో-ఖో పోటీలలో అండర్-17ఇయర్స్ బాలికలు మొదటి బహుమతి గెలుపొందగా అండర్-14 ఇయర్స్ బాలికలు రెండవ బహుమతి గెలుపొందారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపాల్ కృష్ణ ప్రియా విద్యార్థులను అభినందించారు. చదువుతో పాటు క్రీడలలో ఆసక్తి కనబ రిచి రాణించాలని కోరారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ, సతీష్,మమత విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ ను పర్యవేక్షించిన డి ఐ ఓ కల్పన

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :** బుధవారం తెలంగాణ గర్రెపల్లి మోడల్ స్కూల్ ను డి ఐ ఓ కల్పన సందర్శించారు.అందులో భాగంగా ఇంటర్ విద్యార్థులతో మమేకమై కొన్ని ఎగ్జామినేషన్ గురించి సూచనలు,సలహాలు చేశారు. ప్రాక్టికల్ ల్యాబ్ లను పర్యవేక్షించారు. ముఖ్యంగా ఇంటర్ సిలబస్, ప్రాక్టికల్ గురించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బల్బీర్ కౌర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఐ,ఎస్ఐ లకు ఘన సన్మానం



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 03(జనంసాక్షి) :** సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సుబ్బారెడ్డి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రావణ్ కుమార్ ను వినాయక నిమజ్జనం సందర్భంగా సుల్తానాబాద్ పరిధిలోని అన్ని వినాయక ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా వినాయక ఆర్గనైజర్లకు నిమజ్జనం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు,తెలియజేస్తూ అందరూ సమయపాలన పాటించాలని దిశ నిర్దేశం చేశారు. సుల్తానాబాద్ వినాయక ఉత్సవ కమిటీ ఆర్గనైజర్లు అందరూ కలిసి సిఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్ కుమార్ ను ఘనంగా సన్మానించడం జరిగింది.

# నవరాత్రులలో భాగంగా గోపూజ



సుల్తానాబాద్,సెప్టెంబర్ 03(జనంసాక్షి) : నవరాత్రులలో భాగంగా మండల కేంద్రంలోని పూసాలలో గోపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో బుధవారం ఏకాదశి ని పురస్కరించుకొని విఘ్నేశ్వరుడి మండపం ముందు ఉదయం ఆలయంలో గోమాత పూజ మహోత్సవమును భక్తుల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు.గోమాతలో 33 వేల దేవతలు కొలువై ఉన్నాయని పురాణాలు చెబుతున్నాయని వాటిని ప్రసన్నం చేసుకొని గోమాత ఆశీర్వచనం పొందడం ద్వారా చక్కటి ఫలితం లభిస్తుందని పూజారులు పేర్కొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు భక్తులు గోమాతకు పూజలు నిర్వహించి గ్రాసం అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఛైర్మెన్ , వల్స నీలయ్య,నల్ల మల్లేశం,బుర్ల శ్రీధర్, ఒడ్నాల రమేష్ బుర్ర సునీల్,జూలూరి రాజమౌళి,జూలూరి సత్తయ్య,మేడిశెట్టి లక్ష్మీకాంతం లతోపాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# ఓ.సి.పి.5 ఈ.పి.ఆపరేటర్ ఏఐటియుసిలో చేరిక

### ఏఐటియుసి పై పసలేని ఆరోపణలు చేస్తున్న కొన్ని కార్మిక సంఘాలు




**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఓసిపి 5 లో ఈ.పి ఆపరేటర్ గా పని చేస్తున్న రౌతు లక్ష్మి నారాయణ ఏఐటియుసి లో చేరారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ ఆయనకు కండువా కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో ఎల్లా గౌడ్ మాట్లాడుతూ సింగరేణి లో ఏఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం యూనియన్ నాయకులు త్యాగం చేసి ఎన్నో హక్కులు సాధించడం వల్ల నేడు కార్మిక వర్గం వాటిని అనుభవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో ఏడవ సారి జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి గెలిచిన తరువాత ఏఐటియుసి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం యాజమాన్యం తో మాట్లాడి కృషి చేస్తా ఉంటే ఓర్వలేని కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై తమ అక్కసు ను వెళ్ళగక్కుతూ కార్మికుల ను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో గత పది సంవత్సరాలుగా అధికారం లో ఉన్న టిబిజికేఎస్ నాయకులు రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎలాంటి సమస్యలు పరిష్కారం చేయకున్నా ఒక్క విమర్శ, ఆరోపణలు చేయని హెచ్.ఎం.ఎస్, సి.ఐ.టి.యు, ఐ.ఎన్.టి.యు.సి సంఘాల నాయకులు నేడు ఏఐటియుసి పై పస లేని విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎవరెన్ని ఆరోపణలు, విమర్శలు చేసినా ఏఐటియుసి చూస్తూ ఊరుకోదని, కార్మిక వర్గ శ్రేయస్సు కోసం పాటు పడుతామని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, సిద్దమల్ల రాజు, సిర్ర మల్లికార్జున్, గండి ప్రసాద్, దొంత సాయన్న, మానాల శ్రీనివాస్, పొన్నాల వెంకటయ్య, కారంపూరి వెంకన్న, గుర్రం ప్రభుదాస్, నాయిని శంకర్, బలుసు రవి, బండి మల్లేష్, అజీం పాషా, బుర్ర భాస్కర్, ఎం.డి.రియాజొద్దిన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



## పలువురు ఆత్మీయులకు పోచారం పలకరింపు

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలోని బీర్కూర్ మండల కేంద్రంలో పలువురు ఆత్మీయుల కుటుంబ సభ్యులను బీర్కూర్ మండల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో కలిసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అగ్రోస్ ఛైర్మన్ కాసుల బాలరాజు పరామర్శించారు. ఈ సందర్బంగా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మండల నాయకులు దుంపల రాజు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం వారి ఇంటికి వెళ్లి దుంపల రాజుని పరామర్శించారు. అలాగే బీర్కూర్ మండలానికి చెందిన కుటుంబ రావు తల్లి గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిదంగా బీర్కూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ సందీప్ సోదరుడు, బాన్సువాడ పట్టణ మున్సిపల్ ఉద్యోగి ప్రదీప్ గత కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు నెలలుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వారం రోజుల క్రితం మరణించారు. వారి ఇంటికి బుధవారం వెళ్లి సందీప్ ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు

## బ్యాంకు లావాదేవీలపై అవగాహన

**నిజామాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 03 (జనం సాక్షి) :**కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు, కెనరా బ్యాంకు వారి సౌజన్యంతో, ఎస్ఎస్టీ ఎన్జీవో బాన్సువాడ ఆర్థిక అక్ష్య రాష్యత కేంద్రం వారు బ్యాంకులు, పోస్ట్ ఆఫీస్ లలో ఉండే ఇన్సూరెన్స్ పథకాల గురించి, బ్యాంకులలో ఉండే ఖాతాల గురించి, సేవింగ్స్ గురించి డిజిటల్ పేమెంట్స్ గురించి, ఎటిఎం వాడకం గురించి, సుకన్య సంవృద్ధి ఖాతా, ఏపీవై గురించి, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాల జాగ్రత్తల గురించి, కళాజాత బృందం కర్నూల్ వారు ఆటపాటల రూపంలో, డప్పు చప్పుల్ల ద్వారా, మ్యాజిక్ ద్వారా ప్రజలకి అవగాహన కలిపించడం జరిగింది. అలాగే పీఎంఎస్బీవై , జేజేబీవై ఇన్సూరెన్స్ లు గ్రామం లోనే ఎన్రోల్మెంట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాజాత బృందం, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, యూబీఐ బీసీ సంజీవ్, కౌన్సిలర్లు బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్ మరియు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# బోరు మోటర్లు మంజూరు

### కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు

### మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్



**గంభీరావుపేట సెప్టెంబర్ 3 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలో బుధవారం రోజున మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హామీద్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రెండవవార్డు , సీతారాం బజార్ బ్రాహ్మణ వీధిలో జెడ్పినిధులతో నాలుగు లక్షల 50 వేల రూపాయలతో మూడు బోర్లు ను కొబ్బరికాయ కొట్టి దగ్గరుండి వేయించారు. వార్డు ప్రజలు మంచినీళ్లతో చాలా ఇబ్బందులు పడుతున్నామని, మండల కాంగ్రెస్ అధ్యక్షుని దృష్టికి తీసుకెళ్లాగా హామీద్, వెంటనే స్పందించి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిగా వెంటనే స్పందించిన కలెక్టర్ జెడ్పి నిధులతో ప్రజల దాహార్తిని తీర్చేందుకు బోర్లు మోటర్లు వేయించారు. అడిగిన వెంటనే బోర్లు వేయించినం దుకాను, కాలనీవాసులు హామీద్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్క పల్లి బాలయ్య, లింగంపల్లి పరశురాములు గౌడ్, మాడుగుల మల్లయ్య, నాగరాజ్ గౌడ్, దేశెట్టి రాజశేఖర్, తో పాటు పలువురు కాలనీవాసులు పాల్గొన్నారు.

# కఠిన చర్యలు తప్పవు: ఎస్ఐ



**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 03 (జనంసాక్షి):** వినాయకుని నిమజ్జనంలో బాగంగా డీజేలు వాడుతూ ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రయత్నాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని పెద్ద కొడప్గల్ ఎస్సై అరుణ్ కుమార్ డీజే నిర్వాహకులకు హెచ్చరించారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో డీజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు డీజేలు పెట్టకూడదని తెలిపారు. హెచ్చరికలు పట్టించుకోకుండా డీజేలు పెట్టినట్లయితే చట్టపరమైన శిక్షలు తప్పవని అన్నారు.



## కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగకుంటే సిబిఐ ఎంక్వయిరీ కి ఎందుకు భయం

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి

**కమ్మర్పల్లి03సెప్టెంబర్(జనంసాక్షి)**

కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరగకుంటే సిబిఐ ఎంక్వయిరీ కి ఎందుకు భయం అనీ కమ్మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకేట రవి ప్రశ్నించారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం రోజున విలేకరుల సమావేశంలో సుంకేట రవి మాట్లాడుతూ అప్పటి మాజీ మంత్రి హరీష్ రావు,ఎంపీ సంతోష్ కుమార్ కాళేశ్వరం ప్రాజెక్టులో పెద్ద మొత్తంలో అవినీతి చేశారని మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కుమార్తె కవిత స్పష్టంగా చెప్తూ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్టులో అసలు అవినీతి జరగలేదు అని బిఆర్ఎస్ నాయకులు రోడ్లమీదకి వచ్చి ధర్నా చేయడం సిగ్గుచేటని విమర్శించారు.రాష్ట్రంలో వందల సంవత్సరాల క్రితం కట్టిన ప్రాజెక్టులు సురక్షితంగా ఉంటే మరి నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ వద్ద పిల్లర్స్ ఎందుకు కుంగాయో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కాళేశ్వరంపై విచారణ జరిపి జస్టిస్ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా అవినీతి జరిగిందని కేసుని సీబీఐ కి అప్పగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పడిగేల ప్రవీణ్,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు సుంకేట బుచ్చన్న,బుచ్చి మల్లయ్య,సల్లూరి గణేష్,శ్రీనివాస్,శేఖర్, గంగాధర్,ప్రతాప్,రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## కర్షకులపై కనికరం చూపించాలని సీఎంకు విజ్ఞప్తి

**సదాశివ నగర్ సెప్టెంబర్ 3 (జనం సాక్షి)**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో అకాల వర్షాలకు దెబ్బతిన్న చెరువులు రోడ్డు బ్రిడ్జిలు రోడ్లకు సుమారు 200 కోట్ల రూపాయలు ప్యాకేజీ ప్రకటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బారాస నాయకులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాల వల్ల పెద్ద ఎత్తున పంటలు దెబ్బతిన్నాయని పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిఆర్ఎస్ నాయకులు సీఎంకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పై విధంగా మాట్లాడారు ఎల్లారెడ్డినియోజకవర్గంలోని నాగిరెడ్డిపేట్, లింగంపేట్ ,రాజంపేట, తాడువాయి, సదాశివ నగర్, రామారెడ్డి, గాంధారి మండలాలలో పెద్ద ఎత్తున వరి పంట మొక్కజొన్న పత్తి సోయాబీన్ పంటలు దెబ్బతిన్నాయని వారు పేర్కొన్నారు. పంటలే కాకుండా చెరువులు తెగి పంట పొలాల్లో ఇసుక మెటల్ వేశాయని వాటినితొలగించడానికి రైతులకు పెద్ద ఎత్తున ఆర్థిక సాయం చేయాలని కోరారు. అదే కాకుండా రోడ్లు దెబ్బతిని రవాణా సౌకర్యం తీవ్రంగా దెబ్బతిందని నాయకులు పేర్కొన్నారు. గురువారం నియోజకవర్గానికి వచ్చే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించి దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ఇవ్వడమే కాకుండా తెగిపోయిన చెరువులు కుంటలను వెంటనే మరమ్మత్తులు చేయడానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. అలాగే తెగిపోయిన రోడ్లు బిడ్జిలు నిర్మాణానికి వెంటనే నిధులు కేటాయించాలని నియోజక వర్గానికి ప్రత్యేక ప్యాకేజీ కింద 200 కోట్లు నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఉమ్మడి సదాశివ నగర్ మండల్ మాజీ జెడ్పిటిసి పడిగేలా రాజేశ్వరరావు, గాంధారి టిఆర్ఎస్ అధ్యక్షుడు వజీర్ శివాజీ రావు, రామారెడ్డి మాజీ ఎంపీపీ నా రెడ్డి దశరథ్ రెడ్డి, కాలభైరవ స్వామి ఆలయ మాజీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా జిల్లా బీసీ నాయకుడు కలాలి సాయ గౌడ్ టిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చాకలి లింగం, లింబాద్రి నాయక్ కిరణ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు.. కుంకుమార్చనలు ..అన్నదాన కార్యక్రమాలు..

గంభీరావుపేటఆగస్టు03( జనం సాక్షి):

గంభీరావుపేట మండల కేంద్రంలోని మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ,అత్యంత ఆధ్యాత్మిక, భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించారు.ప్రతీ ఏడాదిలాగే ఈసారి కూడా సంఘ సభ్యులు ప్రత్యేక శ్రద్ధతో మండపాన్ని అలంకరించారు. మామిడి తోరణాలు, అరటి ఆకులు, బంగారు రంగు డెకరేషన్ క్లాత్‌లతో దేవాలయ వాతావరణాన్ని తలపించేలా అందంగా తీర్చిదిద్దారు.మధ్యలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు, కుంకుమ అర్చనలు నిర్వహించారు. తర్వాత అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకొని, క్షేమసమృద్ధులు కలుగాలని కోరుకున్నారు. ఉత్సవ వేదికపై భక్తుల హర్షోల్లాసాలతో మంత్రోచ్ఛారణలు, మంగళహారతులు గంభీరంగా ప్రతిధ్వనించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు , అన్నదాన కార్యక్రమాలు , చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సభ్యులు,,భక్తులు ప్రజలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.





## టిఎల్ఎం తో బోధన - విద్యార్థులకు ఇష్టం

### తహసీల్దార్ పుష్పలత

**రుద్రంగి సెప్టెంబర్ 3 (జనంసాక్షి)**

సులువైనరీతిలో విద్యాబోధన చేయడానికి టిఎల్ఎం అనువుగా ఉంటుందని, తద్వారా విద్యార్థులకు చదువు పట్ల మక్కువ కలుగుతుందని స్థానిక తహశీల్దార్ పుష్పలత తెలిపారు. బుధవారం మండల స్థాయి టిఎల్ఎం మేళను స్థానిక రుద్రంగి ఉన్నత పాఠశాలలో ఎంపీడీఓ నటరాజ్,ఎంఈఓ రామకృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఈ మేళాలో మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తమ తమ ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. వారి ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ప్రతీ పాఠశాలనుండి పదుల సంఖ్యలో ప్రదర్శనకు తీసుకొచ్చారు. స్థానిక పాఠశాలల విద్యార్థులు కూడా ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ప్రస్తుతం పాఠశాలలు చక్కగా నిర్వహిస్తున్నారని, పాఠశాలలు సందర్శిస్తానని తెలిపారు. ఎంఈఓ రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశ బోధన కృత్యాధారంగా ఉన్నట్లయితే పాఠశాలకు విద్యార్థులు తప్పనిసరిగా హాజరు అవుతారని, విద్యార్థులకు ఆసక్తి కరంగా ఉంటుందని, బోధన సులభతరం అవుతుందని కావున టిఎల్ఎం వినియోగం పై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా అంజలి, వసంతయ్య, సురేష్ మరియు కార్యక్రమ నిర్వహణ గడప వేణు నిర్వహించారు.

## ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న..

- కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలి..
- ఐ ఎఫ్ టి యు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు నరేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :**



ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ ఐదున హైదరాబాదులో జరిగే సదస్సు వాల్ పోస్టర్ ను సింగరేణి ఆర్ జీ. 1 డివిజన్ పరిధిలోని రైల్వే సైడింగ్ వద్ద ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ మాట్లాడుతూ...దేశంలో ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాల్సిన అవసరం ఉందని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన కోర్టు తీర్పును అమలు చేయకుండా దేశంలో ఉన్నటువంటి కోట్లాది మంది కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల పొట్టలు కొడుతున్న పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయకుండా ఆ యొక్క తీర్పును తొక్కి పెడుతున్న పరిస్థితి కొనసాగుతుందన్నారు. దాని ఫలితంగా దేశంలో పెరుగుతున్న ధరలను పోల్చుకున్నప్పుడు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికుల కుటుంబాలు దినదిన గండంగా దుర్భరమైన పరిస్థితిలు ఎదుర్కొంటున్నారని అన్నారు. దేశంలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జాతీయ కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్. 7న. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క సదస్సుకు జిల్లాలోని అన్ని రంగాల కార్మికులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా నాయకులు ఐ రాజేశం, ఎన్ రాజేందర్,జే కిష్టయ్య, గడ్డి రాజు, ఎస్ కృష్ణ, సురేష్, వెంకటేష్, చిన్నయ్య. తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ నగర్ లో ప్రజా సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే

### ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి:సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్..

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 03(జనం సాక్షి).**



తంగళ్ళపల్లి మండలం, మండేపల్లి శివారులోని కెసిఆర్ నగర్ లో ప్రజా సమస్యల పై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం రోజున సర్వే నిర్వహించడం జరుగుతుందని పత్రిక సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూశం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గ్రామాలలో నెలకొన్న సమస్యలు తెలుసుకోవడం కోసం ప్రజల వద్దకు నేరుగా వెళ్లి అక్కడ స్థానికంగా ఉన్న సమస్యలపై సర్వే చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం అయ్యే విధంగా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దానిలో భాగంగా గురువారం ఉదయం ఏడు గంటలకు కేసీఆర్ నగర్ కాలనీలో ప్రజల సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని వెల్లడించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఆ కాలనీలో అనేక సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని వారి సమస్యలను అధికారులు, నాయకులు పట్టించుకోవడంలేదని అన్నారు. గురువారం నిర్వహించే ప్రజా సమస్యల సర్వేలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు ఎర్రవెల్లి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యుడు రమేష్ చంద్ర, శ్రీరాములు,గోవిందు లక్ష్మణ్, శ్రీనివాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.